
సాక్షి
రంగారెడ్డి
ఆదివారం । 3 । మార్చి । 2024



నిర్లక్ష్యమే ప్రాణం తీసింది

వైద్యుల నిర్లక్ష్యంతో నిండు ప్రాణం పోయిందని ఆరోపిస్తూ మృతుడి కుటుంబ సభ్యులు ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. 8లో▸




కళ్లుచెదిరే కవాతు

బేగంపేటలోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో శనివారం జరిగిన ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ప్లాటినమ్ జూబ్లీ వేడుకలు అబ్బురపరిచాయి. ఈ సందర్భంగా ఎయిర్‌ఫోర్స్ సిబ్బంది నిర్వహించిన హెలికాప్టర్ విన్యాసాలు, కవాతు ఆహూతులను ఆకట్టుకున్నాయి.

– సాక్షి, సిటీబ్యూరో

న్యూస్‌రీల్

ట్రాఫిక్ కేసుల పరిష్కారం



లోక్ అదాలత్ నిర్వహిస్తున్న రిటైర్డు జడ్జి సాంబశివరావు

చేవెళ్ల: ప్రత్యేకంగా నిర్వహిస్తున్న లోక్ అదాలత్‌ల ద్వారా ట్రాఫిక్ పోలీస్ కేసులను పరిష్కరించుకోవాలని రిటైర్డ్ జడ్జి సాంబశివరావు సూచించారు. మండలకేంద్రంలోని కోర్టు ఆవరణలో నిర్వహిస్తున్న ప్రత్యేక లోక్ అదాలత్‌లో శనివారం పలు ట్రాఫిక్ కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ప్రత్యేకంగా ట్రాఫిక్ పోలీసు పెండింగ్ కేసులపై నిర్వహిస్తున్న ఈ లోక్ అదాలత్ ఈనెల 16వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపించినవి, సరైన పత్రాలు లేని కారణంగా నమోదైన కేసులు తదితర వాటిని ఈ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో సీఐ సైదులు, ఎస్‌ఐ విఠల్‌రెడ్డి, సిబ్బంది కవిత, ట్రాఫిక్ పోలీసులు, వాహనదారులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి కాటం స్వరూప

ఆమనగల్లు: లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకుని కక్షిదారులు తమ కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవాలని ఆమనగల్లు ప్రథమశ్రేణి న్యాయమూర్తి కాటం స్వరూప సూచించారు. ఆమనగల్లు పట్టణంలోని కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన పోలీసు కో ఆర్డినేషన్ సమావేశానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈనెల 16న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం పోలీసుశాఖ రాజీ ద్వారా పరిష్కారమయ్యే కేసులను గుర్తించి ఇరువర్గాలను పిలిచి మాట్లాడాలని సూచించారు. సమావేశంలో కడ్తాల సీఐ శివప్రసాద్, మాడ్గుల సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, ఆమనగల్లు ఎక్సైజ్ సీఐ బద్యానాయక్, ఆమనగల్లు ఎస్‌ఐ బాల్‌రాం, తలకొండపల్లి ఎస్‌ఐ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో సత్వర పరిష్కారం



సమావేశంలో పాల్గొన్న జడ్జిలు, అధికారులు

షాద్‌నగర్: లోక్ అదాలత్‌ల ద్వారా కేసులను సత్వరం పరిష్కరించుకోవచ్చని షాద్‌నగర్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి రాజ్యలక్ష్మి అన్నారు. ఈనెల 16న నిర్వహించనున్న జాతీయ లోక్‌అదాలత్‌ను పురస్కరించుకొని షాద్‌నగర్ కోర్టు ఆవరణలో శనివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పెండింగ్ కేసులను పరిష్కరించేందుకు అందరూ కృషి చేయాలన్నారు. జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేసేందుకు న్యాయవాదులు, పోలీసులు సహకరించాలని కోరారు. సమావేశంలో స్పెషల్ బెంచ్ ఆఫీసర్ రవీంద్రసింగ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సూరజ్ సింగ్, అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ జడ్జి ధీరజ్‌కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్ రావు, డీఐ రాంరెడ్డి, ట్రాఫిక్ ఎస్‌ఐ రవీంద్ర నాయక్, ఎస్‌ఐలు సక్రం, కృష్ణకుమార్, ఎక్సైజ్ ఎస్‌ఐ సునీత, తదితరులు పాల్గొన్నారు.

'గ్రూప్స్' ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ఇబ్రహీంపట్నం రూరల్: తెలంగాణ రాష్ట్ర బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్స్‌లో ఉచిత కోచింగ్ ప్రారంభిస్తున్నామని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని టీఎస్ బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 8వ తేదీ నుంచి కోచింగ్ ప్రారంభం అవుతుందని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు 2 నుంచి 7వ తేదీ వరకు నేరుగా లక్ష్మీనగర్ కాలనీ,సైదాబాద్, హైదరాబాద్‌లోని బీసీ స్టడీ సర్కిల్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.5 లక్షలలోపు ఉండాలన్నారు. గ్రా డ్యుయేషన్ పరీక్షల్లో సాధించిన మార్కుల ఆధారంగా రిజర్వేషన్ ప్రకారం అభ్యర్థులను ఎంపిక చేసే విధానం ఉంటుందన్నారు. మరిన్ని వివరాల కోసం 040-24071178, 040- 27077929 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఆ'మోదం' దొరికేనా?

ధరణి పోర్టల్‌లో 40 వేలకుపైగా దరఖాస్తులు

- సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక బృందాలు
- గ్రామాల వారీగా క్షేత్రస్థాయి పర్యటనలు
- ఇరుగు పొరుగు రైతుల నుంచి సమాచార సేకరణ
- ఈ నెల 9లోగా క్లియర్ చేయాలని లక్ష్యం

సాక్షి, రంగారెడ్డిజిల్లా: ధరణి దరఖాస్తుల పరిష్కారం కోసం రెవెన్యూ యంత్రాంగం కదిలింది. ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోలేక పోయిన వివాదాస్పద భూములకు పరిష్కార మార్గం చూపించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో ఈ మేరకు జిల్లా అధికారులు రంగంలోకి దిగారు. మ్యూటేషన్, సక్సేషన్, ఆధార్ సీడింగ్, సరిహద్దు వివాదాలు, విస్తీర్ణంలో హెచ్చుతగ్గులు, పట్టాదారు పాసుపుస్తకంలో తప్పుగా నమోదైన పేర్లలో మార్పులు, చేర్పులు సహా కోర్టు వివాదాల కారణంగా మొత్తం సర్వే నంబర్లు బ్లాక్ చేసిన అంశాలు, ప్రభుత్వ, అసైన్డ్, సీలింగ్, భూదాన్, వక్ఫ్, దేవాదాయ భూములతో పాటు ప్రభుత్వం వివిధ ప్రాజెక్టుల పేరుతో సేకరించి నిషేధం విధించిన భూములకు సంబంధించి సమస్యలు పరిష్కరించనున్నారు. ఇందుకోసం ఇప్పటి వరకు కలెక్టర్‌కు మాత్రమే ఉన్న అధికారాలను ప్రభుత్వం తాజాగా కింది స్థాయి అధికారులకు వికేంద్రీకరించింది. పేర్లలో మార్పులు, చేర్పుల వంటి చిన్నచిన్న అంశాలు తహసీల్దార్ స్థాయిలో, భూ విస్తీర్ణంలో హెచ్చుతగ్గులు, సరిహద్దు వివాదాల వంటి అంశాలకు ఆర్డీఓ స్థాయిలోనే పరిష్కార మార్గం చూపనున్నారు. కోర్టు కేసులు, ఇతర వివాదాస్పద భూ అంశాలను కలెక్టర్ స్థాయిలో పరిష్కరించనున్నారు. ఇందుకోసం ప్రభుత్వం మండలాల వారీగా ప్రత్యేక బృందాలను నియమించింది. ఇప్పటికే వారంతా ఆయా పనుల్లో నిమగ్నమయ్యారు. ఈనెల 9లోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నారు.

గుట్టల్లా పేరుకుపోయిన దరఖాస్తులు

భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా 2018లో గత ప్రభుత్వం ధరణి పోర్టల్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. 2020లో కొత్త ఆర్‌ఓఆర్ చట్టాన్ని అమల్లోకి తెచ్చింది. 35 మాడ్యూళ్ల ద్వారా దరఖాస్తులను స్వీకరించింది. భూ మార్పులు, చేర్పులకు సంబంధించిన అధికారలన్నింటినీ కలెక్టర్లకు కట్టబెట్టింది. ఇలా ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా పోర్టల్‌కు రెండు లక్షల దరఖాస్తులు అందినట్లు తెలిసింది. వీటిలో సుమారు 1.60 లక్షల అప్లికేషన్లను ఆమోదించడమో.. తిరస్కరించడమో చేశారు. 2023 ఫిబ్రవరి నాటికి ధరణి పోర్టల్‌లో 25 వేలకుపైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో మెజార్టీ దరఖాస్తులు వివాదాస్పద భూములకు సంబంధించినవే కావడం విశేషం. అమోయ్‌కుమార్ బదిలీ తర్వాత వచ్చిన ఐఏఎస్‌లు వీటిని ముట్టుకునేందుకే భయపడ్డారు. ప్రభుత్వ పెద్దల ఆదేశాల మేరకు వారికి సంబంధించిన భూముల దరఖాస్తులను పరిష్కరించి, మిగిలిన వాటిని అలాగే వదిలేశారు. వరుస ఎన్నికలకు తోడు ఏడాది కాలంలోనే ముగ్గురు ఐఏఎస్‌లు మారడంతో దరఖాస్తుల సంఖ్య రెట్టింపైంది. ప్రస్తుతం పోర్టల్‌లో 40 వేలకు పైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. వీటిలో ఒక్క యాచారం మండలంలోనే 2,529 ఉన్నట్లు తెలుస్తోంది.



రెవెన్యూ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ శశాంక

పొరపాట్లకు తావివ్వొద్దు

పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయడంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా బాధ్యతగా పని చేయాలని సంబంధిత రెవెన్యూ అధికారులకు కలెక్టర్ శశాంక సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో శనివారం ధరణి దరఖాస్తుల పరిశీలన, ప్రభుత్వ భూముల రక్షణపై రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ధరణి పోర్టల్ పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఏ విధంగా పరిష్కరించాలనే విషయంపై ఆర్డీఓలు, తహసీల్దార్లు, ధరణి ఆపరేటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..గడువు లోపల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాతే ఆన్‌లైన్‌లోనే కాకుండా ఫిజికల్‌గానూ రిపోర్టులు రూపొందించాలని తహసీల్దార్లను ఆదేశించారు. రిపోర్టులను పరిశీలించి సంబంధిత నివేదికలతో పూర్తిస్థాయిలో కలెక్టరేట్‌కు సమర్పించాలన్నారు.ప్రభుత్వం పెండింగ్ దరఖాస్తుల పరిశీలనకు ఈనెల 9వ తేదీ గడువు నిర్దేశించినందున చాలా బాధ్యతతో పాటు వేగవంతంగా స్పెషల్ డ్రైవ్ పూర్తి చేయాలన్నారు. గ్రామాల వారీగా ప్రభుత్వ భూముల వివరాలు ప్రతి తహసీల్దార్ వద్ద ఉండాలని, ధరణి దరఖాస్తులను అందుబాటులో ఉన్న రికార్డుల ద్వారా పరిశీలించి పూర్తి చేయాలన్నారు. మాడ్యూల్ వారీగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ప్రతి దరఖాస్తును పరిష్కరించేలా చర్యలు చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ధరణి ఆపరేటర్లు పాల్గొన్నారు.

ధరణి పోర్టల్‌లో భూ సమస్యలు

పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు	40,000
టీఎం 33 కింద ఉన్నవి	22,000
కోర్టు కేసులకు సంబంధించినవి	5,000
సక్సేషన్‌కు సంబంధించినవి	5,000
నిషేధిత జాబితాలో ఉన్నవి	8,000

రంగంలోకి ప్రత్యేక బృందాలు


జిల్లాలోని 27 మండలాల పరిధిలో 558 పంచాయతీలు ఉన్నాయి. ధరణి సమస్యల పరిష్కారం కోసం ఒక్కో మండలానికి రెండు బృందాల చొప్పున మొత్తం 54 ప్రత్యేక బృందాలను కేటాయించారు. వీటిలో ఒక బృందానికి తహసీల్దార్, మరో బృందానికి డిప్యూటీ తహసీల్దార్ నాయకత్వం వహిస్తారు. ఈ రెండు బృందాల్లోనూ సీనియర్/ జూనియర్ అసిస్టెంట్, వ్యవసాయ విస్తరణ అధికారి, గ్రామ పంచాయతీ కార్యదర్శి సభ్యులుగా ఉంటారు. వీరంతా ఈ నెల 9 వరకు ఆయా మండలాల్లో పర్యటించనున్నారు. ధరణి పోర్టల్‌కు వచ్చిన దరఖాస్తులు.. ఆయా సర్వే నంబర్లలోని భూములకు సంబంధించిన పహణీలు, వన్-బి, ధరణి ఆన్‌లైన్ రికార్డులు పరిశీలించనున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించిన తర్వాతే క్లిష్ట మైన, వివాదాస్పద భూములను పరిష్కరించనున్నారు. భూమికి అటు ఇటుగా ఉన్న రైతులను కూడా పిలిపించి మాట్లాడనున్నారు. ఎలాంటి సమస్య లేదని నిర్ధారించుకున్న తర్వాతే.. వాటిని ఆమోదించడమో లేక తిరస్కరించడమో చేయనున్నారు. ఈ ప్రక్రియ ఈనెల 9లోగా పూర్తి చేయనున్నారు.

కమలం అభ్యర్థులు ఖరారు

- ఎంపీ క్యాండెట్లను ప్రకటించిన బీజేపీ
- చేవెళ్ల నుంచి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి
- మల్కాజ్‌గిరి బరిలో ఈటల రాజేందర్



సాక్షి, సిటీబ్యూరో: లోక్‌సభ స్థానాలకు బీజేపీ అధిష్టానం అభ్యర్థులను ఖరారు చేసింది. చేవెళ్ల స్థానానికి మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మల్కాజ్‌గిరి నుంచి మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను బరిలోకి దింపింది. రాష్ట్రంలో 17 స్థానాలు ఉండగా వీటిలో నాలుగు గ్రేటర్ పరిధిలో ఉన్నాయి. మేడ్చల్-మల్కాజ్‌గిరి స్థానానికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, పార్టీ కార్యదర్శి మురళీధర్ రావు, సీనియర్ నేత ఎం.కొమురయ్య, కొంపెల్లి మోహన్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా అర్బన్ అధ్యక్షుడు హరీశ్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, హన్మకొండ మాజీ ఎంపీ చాడ సురేశ్‌రెడ్డి పోటీ పడ్డారు. ఇప్పటికే తీవ్ర అసంతృప్తిలో ఉన్న కూన.. తాజా అభ్యర్థుల ప్రకటనతో పునరాలోచనలో పడినట్టు తెలిసింది. పార్టీని వీడే అవకాశం కూడా లేకపోలేదని సన్నిహితులు చెబుతున్నారు. మేడ్చల్, రంగారెడ్డి జిల్లాలకు పొరుగున ఉన్న భువనగిరి లోక్‌సభ స్థానం నుంచి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్‌కు అవకాశం కల్పించింది. మహబూబ్‌నగర్ స్థానానికి అభ్యర్థిని ప్రకటించలేదు. ఇక్కడి నుంచి మాజీ మంత్రి డీకే అరుణ, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి పోటీ పడుతుండటమే కారణంగా తెలుస్తోంది.



కొండా విశ్వేశ్వర్‌రెడ్డి
లోక్‌సభ స్థానం: చేవెళ్ల
తండ్రి: జస్టిస్ కొండా మాధవరెడ్డి
స్వస్థలం: బంజారాహిల్స్
విద్యార్హత: కంప్యూటర్ సైన్స్

రాజకీయ నేపథ్యం: 2013లో బీఆర్‌ఎస్ పార్టీలో చేరి.. 2014లో చేవెళ్ల లోక్‌సభ స్థానం నుంచి గెలుపొందారు. ఆ తర్వాత 2018 నవంబర్‌లో అప్పటి టీఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ఇదే లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత 2021 మార్చిలో ఆ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. ఇప్పటి వరకు బీజేపీలోనే క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఆ పార్టీ నుంచి తన అదృష్టాన్ని మరోసారి పరీక్షించుకోబోతున్నారు.



ఈటల రాజేందర్
లోక్‌సభ స్థానం: మల్కాజ్‌గిరి
తండ్రి: ఈటల మల్లయ్య
స్వస్థలం: కమలాపూర్(కరీంనగర్ జిల్లా)
విద్యార్హత: డిగ్రీ

రాజకీయ నేపథ్యం: 1964 మార్చి 20న జన్మించారు. 2003లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం టీఆర్‌ఎస్ పార్టీలో చేరి 2004 ఎన్నికల్లో కమలాపూర్ ఎమ్మెల్యేగా తొలిసారి ఎన్నికయ్యారు. 2008 ఉప ఎన్నికల్లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. వైఎస్ హయాంలో టీఆర్‌ఎస్ ఎల్పీ నేతగా తన వాగ్ధాటితో అందరినీ ఆకట్టుకున్నారు. 2009 నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా కమలాపూర్ హుజూరాబాద్‌గా మారింది. ఆయన 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వకుళాభరణం కృష్ణమోహన్‌రావుపై, 2010లో జరిగిన ఉప ఎన్నికల్లో ముద్దసాని దామోదరరెడ్డిపై గెలిచి నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కేతిరి సుదర్శన్‌రెడ్డిపై గెలిచి కేసీఆర్ తొలి మంత్రివర్గంలో ఆర్థిక, ప్రణాళిక శాఖ, చిన్నమొత్తాల పొదుపు, పౌర సరఫరాలు, తూనికలు కొలతలు, వినియోగదారుల వ్యవహారాల శాఖల బాధ్యతలు నిర్వర్తించారు. 2019లో కేసీఆర్ రెండో మంత్రివర్గంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా కొనసాగారు. టీఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వానికి, ఎమ్మె ల్యే పదవికి 2021 జూన్ 12న రాజీనామా చేసి బీజేపీలో చేరారు. 2021 అక్టోబర్ 30న జరిగిన హుజూరాబాద్ ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి 23,855 ఓట్ల మెజారిటీతో గెలిచారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో హుజూరాబాద్‌తో పాటు కామారెడ్డిలోనూ పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ప్రస్తుతం మల్కాజ్‌గిరి లోక్‌సభ స్థానం నుంచి తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు.



మాజీ మంత్రి హరీశ్‌రావును సత్కరిస్తున్న ఎంపీటీసీ బద్దం సురేందర్‌రెడ్డి తదితరులు

దైవ చింతనతో మానసిక ప్రశాంతత

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

శంకర్‌పల్లి: దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు పేర్కొన్నారు. మండలంలోని కొండకల్‌లో ఎంపీటీసీ బద్దం సురేందర్‌రెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన 45 అడుగుల అభయాంజనేయ స్వామి ప్రాణప్రతిష్ఠలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వికారాబాద్ జెడ్పీ చైర్‌పర్సన్ పి.సునీతారెడ్డి, చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం,కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పామెన జ్యోతి, కొండకల్ మాజీ ఎంపీటీసీ బద్దం జ్యోతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాన్ని ఆవిష్కరించిన చినజీయర్ స్వామి

అంతకు ముందు గ్రామ శివారులోని శ్రీ రామాలయం నుంచి గ్రామంలోని అభయాంజనేయ స్వామి విగ్రహం వరకు గ్రామస్తులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని త్రిదండి జినజీయర్ స్వామి ఆవిష్కరించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఎన్నికల విధులకు సిద్ధంగా ఉండండి

- వివిధ శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశం

ఇబ్రహీంపట్నం రూరల్: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో విధులు నిర్వహించేందుకు వివిధ శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ శశాంక ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో శనివారం ఆర్డీఓలు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో విధులు నిర్వహించేందుకు సిబ్బంది చిరునామాలు, ఎపిక్‌కార్డుల వివరాలు తప్పనిసరిగా అందించాలని అన్నారు. ఇంకా వివరాలు అందించని శాఖల వారు వెంటనే జిల్లా పరిశ్రమల శాఖ వారికి అందజేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, ఆర్డీఓలు సూరజ్‌కుమార్, రవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గీతారెడ్డి,డీసీసీఓ ధాత్రిదేవి,ఎల్‌డీఎం కుసుమ, డీపీఓ సురేష్ మోహన్, ఎన్నికల విభాగం అధికారి సైదులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శశాంక

ముంచుకొస్తున్న 'ఉపాధి' గడువు

గ్రామీణ పేదరిక నిర్మూలన పథకంగా పేరుగాంచిన ఉపాధి హామీ పథకం అమలుకు ఆదిలో అధికారులు నిర్లక్ష్యం వహించారు. బయోమెట్రిక్‌పై అవగాహన లేక కూలీలు సైతం పనులకు దూరంగా ఉన్నారు. ప్రస్తుతం గడువు సమీపించడంతో అధికారుల హడావుడి పెరిగింది.

- ఈనెల 31 వరకు 48లక్షల పనిదినాలు లక్ష్యం
- ఆఖరులో అధికారుల హడావుడి
- పనిరోజులు పెంచాలని క్షేత్రస్థాయి సిబ్బందిపై ఒత్తిడి
- బిల్లులు అందక పనులకు హాజరుకాని కూలీలు



దాద్‌పల్లిలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు (ఫైల్)

యాచారం: ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించే విషయంలో గడువు ముంచుకొస్తుండడంతో అధికారుల్లో హడావుడి కనిపిస్తోంది. ఏడాది ప్రారంభంలో పనులు కల్పించే విషయంలో నిర్లక్ష్యం వహించి చివరి దశలో ఉపాధి పని దినాలు పెంచండని క్షేత్రస్థాయి సిబ్బందిపై డీఆర్‌డీఓ (జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ) ఉన్నతాధికారులు ఒత్తిడి పెంచుతున్నారు. జిల్లా వ్యాప్తంగా డివిజన్ స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి కూలీల సంఖ్య పెంచండి.. ప్రతీ వారం నగదు చెల్లిస్తామని చెప్పండి.. గ్రామాల్లో దండోరా వేయించండి.. ప్రజాప్రతినిధుల సహకారం తీసుకోండి అంటూ మెడపై కత్తి పెట్టి సుతిమెత్తగా హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

పనిదినాలు కల్పించేందుకు హడావుడి

జిల్లాలో 2023-24 ఏడాదికి దాదాపు రూ.131కోట్లకు పైగా నిధులతో ఉపాధి కూలీలకు పనులు కల్పించాలన్నదే లక్ష్యం. మొత్తంగా 2,70,000 మంది కూలీలకు 2023 ఏప్రిల్ ప్రారంభం నుంచి 2024 మార్చి 31 వరకు 48,44,136 పని దినాలు కల్పించాలన్నదే లక్ష్యం. కానీ ఇప్పటి వరకు 22,51,000 పని దినాలే కల్పించారు. మరో నెల రోజుల గడువు మాత్రమే ఉండడంతో అధికారులు మండలాల వారీగా పర్యటనలు చేస్తూ పనిదినాలు కల్పించే విషయంలో తెగ హడావుడి చేస్తున్నారు.

పనులకు 12వేల మందే..

జిల్లా వ్యాప్తంగా 2,70,000 ఉపాధి కూలీలుండగా ప్రస్తుతం ఉపాధి పనులకు కేవలం 12,546 వేల మంది కూలీలే వెళ్తున్నారు. సకాలంలో డబ్బులు అందక మిగిలిన 2,57,454 మంది ఆసక్తి చూపడం లేదు. పనులు చేసే కూలీల్లో 50 శాతం మంది వంద రోజుల పని దినాలు పూర్తి చేసుకోవాల్సి ఉండగా.. ఈ ఏడాది కేవలం 987 మంది మాత్రమే పూర్తి చేసుకున్నారు. చేసిన ఉపాధి పనులకు గాను వందలాది మంది కూలీలకు గాను రూ.లక్షలాది నిధులు బకాయిలు అందాల్సి ఉంది. నిబంధనల ప్రకారం ప్రతీ వారం అందాల్సిన కూలి డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమ కావడం లేదని కూలీలు వాపోతున్నారు. కూలీల సంఖ్య అధికంగా ఉన్న యాచారం, మంచాల, కందుకూరు, మాడ్గుల, ఆమనగల్లు, తలకొండపల్లిలోనూ కూలీలు ఉపాధి పనులకు వెళ్లడానికి ఆసక్తి చూపడం లేదు. వేతనాలు పంపిణీ చేసే విషయంలో జాప్యం చేస్తుండడంతో రోజు వారీ పనులకే కూలీలు ఆసక్తి చూపుతున్నారు.

ఉపాధి పనుల వివరాలు

జాబ్ కార్డులు పొందిన కుటుంబాలు	1,61,000
కూలీల సంఖ్య	2,70,000
పనులు చేస్తున్న కూలీలు	12,546
పనిదినాల లక్ష్యం	48,44,136
పూర్తయిన పనిరోజులు	22,51,000
కల్పించాల్సిన పనిదినాలు	25,93,136
వంద రోజులు పూర్తి చేసుకున్న కూలీలు	987
2023-24కు మంజూరైన బడ్జెట్	రూ. 131 కోట్లు

అవగాహన లేక ఆగుతున్న పైకం

కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే ఉపాధి నిధులు నేరుగా కూలీల ఖాతాల్లో జమచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న రాగస్ (రాష్ట్రీయ గ్రామీణ అభివృద్ధి సమాచారం) సాఫ్ట్‌వేర్‌ను రద్దు చేసి గతేడాది ఎన్ఐసీ(నేషనల్ ఇన్ఫార్మేటిక్ సెంటర్) నూతన సాఫ్ట్‌వేర్ తీసుకొచ్చారు. సాఫ్ట్‌వేర్ మారడంతో కూలీల రికార్డుల నమోదులో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కూలీలకు వేతనాలు రాకపోతే ఎవరిని అడగాలో తెలియని దుస్థితి. కూలీలు బిల్లులు జమయ్యే బ్యాంకు లు, తపాలా కార్యాలయాల్లో బయోమెట్రిక్ (నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) నమోదు కాకపోవడంతో బిల్లులు వారి ఖాతాల్లో జమ కావడంలేదు. బయోమెట్రిక్ నమోదుపై కూలీలకు అవగాహన లేకపోవడంతో పనులు చేసినా డబ్బులు రావడం లేదని దూరంగా ఉంటున్నారు. ప్రతి సంవత్సరం టార్గెట్ ప్రకారం ఉపాధి పనులు పూర్తి చేస్తేనే కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రామాల్లోని సీసీ రోడ్లకు ప్రత్యేక నిధులు మంజూరయ్యే అవకాశం ఉంటుంది.

కూలీలు పెరుగుతున్నారు

జిల్లాలో ప్రస్తుతం 13 వేల మందికి పైగా కూలీలు ఉపాధి పనులకు వస్తున్నారు. కూలీల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. మార్చిలోగా ఎక్కువ సంఖ్యలో కూలీలకు పని దినాలు కల్పిస్తాం. ఎన్పీసీఐ బయోమెట్రిక్ లేకపోవడంతో కొంత మంది కూలీల ఖాతాల్లో బిల్లులు జమ కావడం లేదు. ఎన్పీసీఐ ఉన్న వారినే ఉపాధి పనులకు రావాలని సూచిస్తున్నాం. కూలీలకు సకాలంలోనే వారి ఖాతాల్లో బిల్లులు జమయ్యేలా కృషి చేస్తున్నాం. అవకాశాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలి.

– ఎల్.శ్రీలత, డీఆర్‌డీఓ

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Automobiles

AUTO FINANCE

■ New & Used కార్లకు 1 రోజులో ప్రైవేట్ ఫైనాన్స్ సిబిల్ ప్రాబ్లం ఉన్న 80% to 90% చేయబడును బ్యాంకు ఫైనాన్స్ కూడా కలదు. అన్ని రకముల పాత కార్లు కొనబడును అమ్మబడును. సంప్ర: 8019761089. [H-793699]

Education

■ రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed (TTC), B.Ed, B.P.Ed, MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. 3 నెలల్లో కోర్స్ పూర్తిచేసే అవకాశం. ఫోన్: 8888977112,339. [HA-14161]

■ అడ్మిషన్స్: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, PG /B.Tech/M.Tech/MBA/MCA/MS/MBBS/D/B/M ఫార్మసీ, FAST TRACK (ఫెయిల్ స్టూడెంట్) WT'S app: PH: 7993080835. [HA-1267]

Real Estate

■ రాజధాని రైతులకి కేటాయించిన కమర్షియల్/ రెసిడెన్షియల్ ప్లాట్స్ అమరావతిరోడ్ CRDA అప్రూవల్ ప్లాట్స్ 11000 నుండి 15000 & కన్వర్షన్ ప్లాట్స్ 7500 మాత్రమే. ఫోన్: 9849098989 [G-705]

■ గుంటూరు సిటీలో గోరంట్ల అంజలి, కల్పతరువు, GPR, భాష్యం, సొసైటీ, రెడ్డిపాలెం, పెదకాకాని, ఇన్నర్ రోడ్డు, JKC రోడ్, లాం, చలపతి, జనచైతన్య ప్లాట్లు అమ్మదలచిన వారు సంప్ర: 9948779955 [G-8663]

■ Open Plots, Constructing House / Firm, Agri.Lands. సిమెంట్ స్లాబ్స్‌తో కాంపౌండ్ వాల్ కట్టబడును, అతి తక్కువ Cost తో. సంప్ర: 7816074811, 9912660879. [H-788296]

■ శంకర్‌పల్లి, చేవెళ్ల, పరిగి, షాద్ నగర్, శంషాబాద్, తాండూర్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, జడ్చర్లలో ల్యాండ్స్ & ప్లాట్స్, విల్లాస్ అన్ని రకాల ప్రాపర్టీస్ అమ్మ/కొనబడును. ఫైనాన్స్ ఇవ్వబడును. ఫోన్: 9440571029 [HA-723]

BUILDING & CONSTRUCTION

■ ఇల్లు కట్టి ఇవ్వబడును. అతి తక్కువ SFT రేట్లలో గుడ్ క్వాలిటీ మెటీరియల్స్, వాస్తు ప్రకారంగా వర్కింగ్ ప్లాన్స్‌తో అతితక్కువ సమయంలో కన్‌స్ట్రక్షన్ చేయబడును. ఫోన్: 8142384118. [H-799706]

COMMERCIAL

■ సికింద్రాబాద్ మినిస్టర్ రోడ్‌లో రన్నింగ్‌లో ఉన్న డ్రైవ్-ఇన్‌లో కమర్షియల్ షాపులు అద్దెకు కలవు. ఇటాలియన్, చైనీస్, ఫ్రూట్‌జ్యూస్, టీ షాపులకి అనువైనది. ఫోన్: 9885234341 [HA-13065]

■ 3 Floor Commercial Building With Lift On Main Road Beside Nagaram Bus Stop Near ECIL, 3000 Sft. Call After 2pm. Call: 9985634595. [H-189649]

CONSULTANCY SERVICES

■ HMDA / LRS, Layout Plans, LRS Plans, Buildings, Godowns, CLU, Industrial Plans @ SJC Complex Ameerpet. 9347307793. [H-787807]

FLAT FOR SALE

■ ఉప్పల్ బగాయత్ నాగోల్ Metro Station దగ్గరలో 3 BHK Flats, 1630, 1740 Sq. Feets New Construction అమ్మకమునకు కలదు. సంప్ర: 9381239765. [H-799763]

■ నాచారం మానిక్ చంద్ రోడ్‌లో 2 BHK, 3 BHK Flats అమ్మకానికి కలవు, Ready to Occupy Per Sq. Feet 5100/-. ఫోన్: 8142750036 / 9440792796 [H-799762]

■ KPHB Colony, Kukatpally, 3 BHK East / West facing Luxury Deluxe flats for Sale on 80 Feet Road, near Lodha. 100% Vastu. Ph: 8686961254 / 9989689940 [HA-31628]

■ Premium Ready to Occupy Near Sahara Estates Beside 100 FEET 2 ROADS, 2bhk,1110 SFT, LB NAGAR 3bhk,2700 SFT & Vanastlipuram 260 yds Land For Sale. PH: 9396145146. [H-801485]

■ Kapra, Next to D-Mart Last Few 2 & 3 BHK Flats For Resale Gated Community, Clubhouse, Swimmingpool. No GST. Call: 08069045555 [H-787946]

■ Marredpally New 2 Bedroom Deluxe Flats, 1160Sft, 24hrs water, Lift, Transformer, Bank Approved Ready to occupy Rate: 72Lacs Contact: 9000221180 [H-787803]

■ Nagaram Shilpa Nagar HMDA Approved East, West Facing New 2 BHK Flats Water, Vasthu, All Amenities Ready to Move. PH: 9000244475 / 9000800025 [H-787894]

HOUSE FOR SALE

■ హయత్ నగర్, మదర్ డైరీ దగ్గర, New ఇండిపెండెంట్ హౌస్, 133 చ. గ॥, 2 BHK, E/F అమ్మబడును. గ్రౌండ్ ఫ్లోర్ 1 పార్కింగ్. ఫోన్: 9908986252 [H-801488]

■ నాగారంలో 133 sq.yds ఇండివిడ్యువల్ హౌస్ ఈస్ట్ ఫేసింగ్‌తో అమ్మకమునకు కలదు. సంప్రదించండి. 9491894547. [H-799770]

■ మహేశ్వరంలో 76 లక్షలకే 167 చ॥గ॥ గేటెడ్ కమ్యూనిటీలో ఇండిపెండెంట్ హౌసెస్ అమ్మకానికి కలవు. 90% బ్యాంక్ లోన్. ఫోన్: 7989493073. [H-787949]



■ హయత్‌నగర్ మునగనూరు బ్యాంక్ కాలనీలో 200 గజాలు, S/F, 1600 Sft కొత్త ఇల్లు అమ్మకానికి కలదు. త్రాగు నీరు, డ్రైనేజీ కూడా కలదు. కేవలం 99 లక్షలు. ఫోన్: 9849688626. [HA-1544]

■ Indep. duplex type house, 34 sq.yds, G+1 Floor, 2 Side Road. Rental Income 10k. Nr. St.Mary's School, Regimental Bazaar, Sec'bad. PH: 9849044793. [H-801678]

■ Alwal, West Venkatapuram, Dinakar Nagar, Road No.10, Indp House, G+2, 2500 Sft, E/F, 100% Vastu, 30 feet Road, Ready to Occupy. PH: 9652585949 / 9440067210. [H-804753]

■ N/E CORNER House with N/E Extended @ Kanajiguda Trimulgherry 211 Sq. Yds G+2+ Pent House. 50K Rents PM. (2.20 Cr. slight neg). Call: 9963982107. [H-787991]

LAND FOR SALE

■ నారాయణఖేడ్ దగ్గరలో 1 గుంట భూమి 1.2 లక్షలకి, 5 గుంటలు 5 లక్షలు మాత్రమే, 1 ఎకరానికి 19.9 లక్షలు భూమి అమ్మకానికి కలదు + మార్కెటింగ్ టీం కావలెను. ఫోన్: 6304614531. [H-787929]

■ మహేశ్వరం - మన్‌సాన్‌పల్లి - తుక్కుగూడ - నాగారం-దుబ్బచర్ల-పులిమామిడి-తుమ్మలూర్ -కందుకూర్-శ్రీశైలం హైవేలోని ప్లాట్లు & భూములు కొనబడును. ఫోన్: 9966521191 [H-799708]

■ అద్దంకి దగ్గరలో అన్ని వసతులతో, అందుబాటు ధరలో వ్యవసాయ భూమి 56 ఎ॥ Red Soil-Clear Title పూర్తి నీటి వసతి Roadface అన్ని రకాల తోటలకు అనువైన భూమి. ఫోన్: 9494563339. [HA-8733]

■ విశాఖలో పరవాడ దీపాంజలినగర్ ఎదురుగా VUDA వెంచర్స్ ఆనుకొని 6 ఎకరాల భూమి అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 63094 13937 [V-1936]

■ హైదరాబాద్, చేవెళ్లలో మెయిన్ రోడ్ ఫేస్, గేటెడ్ కమ్యూనిటీ & విల్లాస్ ప్రాజెక్ట్ కోసం అనువుగా ఉన్న 27 ఎకరాల భూమి అమ్మకమునకు కలవు. ఫోన్: 8125919986. [HA-3256]

PLOT FOR SALE

■ 100 గజాలు 7, 49 వేలకే DTCP ప్లాట్లు VIJ హైవే, చౌటుప్పల్ Nr టోల్ ప్లాజా. Spot పేమెంట్ పై 10 Gr బంగారం ఉచితం. RRR డబుల్ గ్యారెంటీ. ఫోన్: 7842408719. [HA-9979]

■ మేడిపల్లి ఫుల్ డెవలప్ కాలనీలో 320 గ॥ E/F & 360 గ॥ W/F ప్లాట్ 30, 40 ఫీట్ రోడ్లతో సేల్‌కు నో బ్రోకర్స్. ఫోన్: 7989823219, 9848116652 [H-801545]

■ తుప్రాన్‌పేట, గ్రీన్ సిటీలో, W/F, 267 చ॥గ॥ ప్లాట్స్ &రాచలూరులో చలపతి వెంచర్ W/S ఫేసింగ్ 250 గ॥ల ప్లాట్స్ ✆ 93939 33645 / 96663 56634 [B-3089]

■ బీబీనగర్, ఎయిమ్స్ హాస్పిటల్ దగ్గరలో HMDA, RERA అప్రూవ్డ్ ప్లాట్స్ బ్యాంక్ లోన్ 60% గేటెడ్ కమ్యూనిటీ, గజం॥ కే॥ 12,500/- స్పాట్ రిజి॥ సంప్ర: 8639545438. [H-804759]

■ విశాఖలో పరవాడ దగ్గర ఉడా అప్రూవ్డ్ లేఅవుట్‌లో 40 ft BT రోడ్లు, డ్రైనేజీ, పార్క్ & విద్యుత్ సౌకర్యాలతో 267, 200, 167 చ॥గ॥ ప్లాట్లు రిజిస్ట్రేషన్‌తో చ॥గ॥ రూ.8500/-లకే అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983, 99498 60840 [V-1937]

■ Nest Infra Developers, ఔషాపూర్ & బీబీ నగర్‌లలో With Rera HMDA ప్లాట్లు అమ్మకానికి కలవు, బ్యాంక్ లోన్ కలదు, సంప్ర: 9553161615. [H-801676]

■ ఇబ్రహీంపట్నం టౌన్‌కి దగ్గరలో HMDA, Rera పర్మిషన్‌తో డెవలప్ చేయబడిన 150 గజాల ప్లాట్లు అమ్మకమునకు కలవు. సంప్ర: 9603061171, 9603061171. [H-799764]

■ షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఅవుట్లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, ఫ్రీసైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. [H-799908]

■ హైదరాబాద్ నుండి నర్సాపూర్ హైవేలో కౌడిపల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్ ల్యాండ్‌లో గజం కేవలం 3 వేలకే స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. మార్కెటింగ్ టీం కావలెను. 9030591797. [H-787939]

■ షాద్ నగర్ మున్సిపల్ పరిధిలో గజం 15999/- వేలకే HMDA, APPROVED తో ఇల్లు కట్టుకోవడానికి రెడీగా ప్లాట్స్ కలవు. మార్కెటింగ్ టీం కావలెను. ఫోన్: 9030591797. [H-787928]

■ HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ప్లాట్స్ @ బిఫోర్ చౌటుప్పల్ విజయవాడ H/W 50 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీ అన్ని డెవలప్ స్పాట్ రిజిస్ట్రేషన్, 70%. ఫోన్: 8919521646. [HA-1044]

■ లాంచింగ్ ఆఫర్ Rs. 9999/- Sq.y @ రాజాపూర్ బెంగుళూరు హైవే Nr. పోలెపల్లి సెజ్. రేరా & MUDA అప్రూవ్డ్ ప్లాట్లు & కొత్తూరులో HMDA, షాద్‌నగర్‌లో DTCP ప్లాట్లు. స్పా.రి. సంప్ర: 9966752929. [H-793695]

■ VJA, మంగళగిరి, బెంజిసర్కిల్‌కి 6 కి.మీ. బందరు రోడ్డు, గన్నవరం, నున్న నూజివీడు రోడ్డులో కంచికచర్ల దగ్గర ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/- నుండి 16,500/- సంప్ర ✆ 93906 65999 [B-228]

■ తూప్రాన్‌పేట్ గణేష్ వినిలియం విజయవాడ మెయిన్ రోడ్‌కి దగ్గరలోని ప్లాట్ 300 Sq.Yds W/F కేవలం రూ. 8,000/- గజం మాత్రమే. అర్జెంట్. సెల్ ఫోన్: 9849688626. [HA-1550]

■ అంబర్‌పేట-కోహెడ (గండి చెరువు లోడ్ బ్రిడ్జి ప్రక్కన సంగి టెంపుల్‌కి వెళ్ళే రోడ్ వైపున) ORR రోడ్డు ఫేసింగ్, ఫోర్ సైడ్ రోడ్డు కమర్షియల్ బిట్ 1600 గజాలు స్థలం విత్ LRS ఫుల్ పెయిడ్ + పర్మిషన్‌తో అమ్మకానికి / డెవలప్‌మెంట్‌కి కలదు. ఫోన్: 9666537593/ 9440023929 [H-787899]

■ Farm Plots@2,250/- per sqy Nr Balanagar, Bangalor Highway DTCP Norms, R zone, Fruit plantation, Red soil, Gtd Commt. Ph:9652860980. [HA-31646]

■ CHINTALAKUNTA - Adjacent to FCI COLONY 289 Square Yards Open Plot. Good Residential Locality. Contact: 9347336161. [H-799910]

■ Ramanthapur KCR Nagar 124 yds East Facing For yard 35,000/- and Negotiable. Contact: 9949056305 [H-799767]

■ About 280 sqy Open Plot at Ramantapur, Uppal in Sri Ramapuram Colony Near Chirch Colony. Contact: 9441277641. [HA-3576]

TO-LET

■ అమీర్‌పేట్ ఏరియాలో ఆఫీస్ షేరింగ్ రూమ్స్ కలవు. కావలసిన వారు సంప్రదించండి. (Wanted Telecallers). ఫోన్: 9603505268 / 9063087521. [H-801681]

■ Guest House / Function Hall at Shamshabad For Marriages / Birthday /Cinema Suitings / Serials & Other Events. PH: 8328120057, 9542350159 [H-799909]

VILLA FOR SALE

■ Golden Leaves Villas 200 Sq.yds 2600 sft, G+1, 3 BHK, Fathulguda, Jaipur Colony, Bandlaguda Road, Nagole. Negotiable. PH: 9963986181 [H-799769]

Services

■ లీగల్ & డిటెక్టివ్ సర్వీసెస్: సివిల్, క్రిమినల్, ఫ్యామిలీ, ప్రాపర్టీ, డైవోర్స్, హై కోర్ట్, సుప్రీమ్ కోర్ట్ పెండింగ్ కేసుల ఫాస్ట్ సెటిల్‌మెంట్ కొరకు అడ్వకేట్ శ్రీనివాస రామ చంద్ర రెడ్డి, ఫోన్: 9676094111 [HA-1269]

■ Website Developer We Make All Types of Website i.e Professional Business, Portfolios, E. Commerce, Real Estate, Hospital, Educational, Events, Apps Etc. Low Price. PH: 9030621482. [H-799768]

FOR SALE

■ మంచి రన్నింగ్‌లో ఉన్న మ్యాచింగ్ సెంటర్ (బట్టల దుకాణం) అమ్మకానికి కలదు. R.K Puram, Kolhapet. ఫోన్: 8919697551 [H-793700]

■ Good Condition 2 Years Old Tread Mill (GYM Walking Machine) For Sale. Contact: 7207607851 / 9440845250. [H-793698]

■ Straberry Multicuisin Restaurant, Opp DMart, Vanastalipuram, Morning & Evening Tiffins & Restaurant 5am to 11pm Sale or Lease. 8499994201, 8019250096 [HA-1442]

BUSINESS SERVICE

BUSINESS OFFER

■ పెట్టుబడి, అనుభవం లేకున్నా స్త్రీ/పు ఎవరైనా కార్పొరేట్ రియాల్టీ సంస్థలో బిజినెస్ మేనేజర్‌గా పార్ట్/ఫుల్ టైమ్ పనిచేస్తూ 25 వేల నుండి లక్ష వరకు సంపాదించండి. ఫోన్: 9989747897. [H-801682]

■ మీకు హోటల్ బిజినెస్ పట్ల ఆసక్తి ఉందా? తక్కువ పెట్టుబడితో మేమిచ్చే ప్లేస్‌లో షీరో కిచెన్‌ని ప్రారంభించి కచ్చితమైన ఆదాయాన్ని పొందండి, వివరాలకు మీ పేరు, ఏరియా వాట్సాప్ చెయ్యండి: 6309527444. [H-787733]

■ నిరుద్యోగులకు ఆర్థిక సమస్యలు ఉన్న వారికి మంచి అవకాశం అందరికీ ఉపయోగపడే పుస్తకాలు అమ్ముతూ (జీతం+కమిషన్) సంపాదించండి ఆఫీస్ @ నాగోల్. ఫోన్: 9701111484. [H-799765]

■ రెస్టారెంట్ బిజినెస్ పెట్టాలని ఉందా? ఫ్రాంచైజ్ కొరకు మా వద్ద 4 బ్రాండ్లు ఉన్నాయి. వివరాలకై సంప్రదించండి: 8328433913. [HA-2385]

■ మా ఆర్గానిక్ గొర్రెల & మేకల పెంపకం ఫార్మ్ నందు 1 లక్ష నుండి 5 లక్షల వరకు పెట్టుబడులు కావలెను. మంత్లీ రిటర్న్స్. ఫోన్: 9390585813. [HA-14160]

■ Well Running beauty Parlour for Sale @Neredmet Since 8Yr's, 1K + Customers. Rented Premises. Ph: 9441112401 [H-804760]

INVESTMENT

■ Be a proud owner of world class commercial property @ 36L/28.5L & get Lifetime 40K/ 10K PM with periodical increase. 7799195959 [H-801671]

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, Kothakurva Manasa W/o Kothakurva Venkatesh R/o 2-76 Aloor Village Chevella Mandal, Dist: Rangareddy, Telangana 501503 declare that Mote Manasa and Kothakurva Manasa both names belongs to same person. [HA-10335]

■ I, Farha D/o Ahmed Hussain Mohammed Ayyoob, Occ: Student, R/o H.No: 8-3-168/E/2/50&51, # 204, Venkateshwara Residency, Rajeev Nagar, Hyderabad - 45, Telangana Changed My Name as Farha Shireen [H-799911]

■ I, Nethi Srinivas, S/o late. Ramakistaiah Neti, R/o. Plot No:174, FCI colony, Vanasthalipuram, TS changed my name as Ramakrishna Srinivas Gupta Neti [H-801490]

OLD AGE HOME

■ ఈశ్వర్ హోం కేర్ సర్వీస్ 24 గం॥లు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకోవడానికి ఇంటి/ వంట పనికి పని మనుషులను పంపబడును. ఫోన్: 9704723300 / 8790713300 [H-799808]

■ అప్సాన హోమ్ కేర్ సర్వీస్ వృద్ధులకు మంచాన ఉన్న వారికి 24 గంటలు సేవలు చేయబడును.అనుభవం గల అటెండర్‌లను మీ ఇంటికి పంపించబడును. ఫోన్: 8125015291 [HA-14169]

■ స్టార్ ఓల్డ్ ఏజ్ హోమ్/ హోంకేర్ సర్వీస్: 24 గం॥ వృద్ధులను, పెద్దవారిని, పేషంట్లను, చిన్న పిల్లలను చూసుకోవడానికి, ఇంటి, వంట పని చేయుటకు మీ ఇంటివద్దకే అనుభవం గల వర్కర్లని స్త్రీ/పు॥లను పంపించగలము. సెల్: 8186926067, 8977263124. [W-1220996]

■ నారీ వృద్ధుల కోసం మరియు భార్యాభర్తల కోసం 24 గం. A/C & N/C గదులు అటాచ్ బాత్‌రూమ్ ఫర్నీచర్‌తో మేడిపల్లి హైవే ఉప్పల్ & Ecil. 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 9515474083 / 9700006699. [H-788146]

TOURS & TRAVELS

■ ★27/03-8 జ్యోతిర్లింగాలు, 4 ద్వారకలు 13 రోజు; ★11/04 - కాశీ, నేపాల్, ముక్తినాథ్ 18 రోజు; ★29/04-రామేశ్వరం-22 యా॥, 10 రోజు; ★29/04 - భువనేశ్వర్, గిరిజాదేవి, బైద్యనాథ్, కలకత్తా, గంగాసాగర్, గౌహతి కామాఖ్య; ★11/05 - అరకులోయ మరియు బద్రి, కేదార్, అష్టవినాయకులు, కర్ణాటక యాత్రలకు సంప్ర: భాస్కరరావు, ఫోన్: 9848088847. [HA-13607]

■ 18/3 కాశీ *10/4 ముక్తినాథ్ * 24/4 నర్మదా నది పుష్కరాలు, గుజరాత్, రాజస్థాన్ * 3/5 అమర్ కంటక్, ఖజురహో * 15/5, 19/5, 22/5, 24/5, 29/5 చార్‌ధామ్ * 10/6 అమర్ నాథ్ & కైలాస మానస సరోవర్ యాత్రకు సంప్ర: శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర టూర్స్ & ట్రావెల్స్, అమీర్‌పేట Ph:9490749522 [HA-13608]

■ SVS టూర్స్ & ట్రావెల్స్ వైష్ణోదేవి, నేపాల్, నర్మదా పుష్కర్, చార్‌ధామ్, అమర్‌నాథ్, తమిళనాడు, కర్ణాటక, గుజరాత్ యాత్రలకొరకు సంప్ర: 9030123243 / 7386579123. [H-799761]

Wanted

■ సార్ మీరు CAR Driver కోసం వెతుకుతున్నారా, అయితే వెంటనే కాల్ చేయండి Chandu డ్రైవర్, ఫోన్: 9666661724 [H-787731]

■ ఓల్డ్ ఏజ్ ఆశ్రమం కుత్బుల్లాపూర్‌లో పనిచేయడానికి వార్డ్ బాయ్స్, ఆయాస్, డ్రైవర్ & హౌస్ కీపింగ్ కావలెను. వయసు 40 సం. లోపు, మంచి జీతం + ఫుడ్ + వసతి కలదు. 24 గం. ఫోన్: 9391092511. [HA-1588]

■ సైన్ బోర్డ్ కంపెనీలో పనిచేయుటకు హెల్పర్స్, అనుభవం గల టాటా ఏస్ డ్రైవర్ కావలెను. బెస్ట్ ఐడియాస్, అలీకేఫ్ చౌరస్తా, అంబర్ పేట్. ఫోన్: 9963999123, 040-29887188. [H-801548]

■ అప్సాన హోమ్ కేర్! పెద్దవారికి సేవ చేయుటకు పేషంట్ కేర్‌టేకర్స్, ఆయాలు, స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 18 - 25 వేలు, రూం+భోజన సౌకర్యం కలదు. ఫోన్: 8125015291. [HA-14170]

■ బ్రాహ్మణ ఇంటికి ముగ్గురికి వంట / ఇంటి పనికి 50 సం॥ లోపు ఒంటరి స్త్రీ కావలెను. అల్వాల్, వసతి+భోజనం+జీతం. ఫోన్: 9848170066 / 7981740631 [H-801680]

■ రిసెప్షనిస్ట్ టెలికాలర్స్, విలేకర్లు, వీడియో ఎడిటర్లు, కరెస్పాన్స్, DTP, డ్రైవర్లు, కుక్స్, సూపర్‌వైజర్స్, హెల్పర్స్. జీ: 15k - 20k ఫ్రీ హాస్టల్. ఫోన్: 9100729447. [HA-3649]

■ రియల్ ఎస్టేట్ కంపెనీలో డోర్ టు డోర్ పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతం: 20,000/- Ph: 9344111666 [HA-96771]

■ Priyanka Tent House కొరకు Experience, లైసెన్స్ ఉన్న Driver కావలెను. Ramnagar, Hyderabad 9912152790, 9246546623 [HA-96772]

■ అర్జెంట్ సెక్యూరిటీ గార్డ్స్, సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్స్, BDO & అకౌంటెంట్ (M/F) కూకట్‌పల్లి, ప్రగతి నగర్ ఏరియాల కొరకు కావలెను. (ఫ్రెషర్‌కి ప్రత్యేకం). సంప్ర: 7675830044. [H-804809]

■ మెహిదీపట్నం - అత్తాపూర్ రోడ్డులో జ్యోతినగర్ నందు కారు డ్రైవర్ & ఇంట్లో పనిచేయుటకు ఆడ మనిషి కావలెను. విడివిడిగా లేదా భార్యాభర్తలు అయినా అభ్యంతరం లేదు. ఫోన్: 9885890222 / 8777414309. [HA-1309]

■ బేబీకేర్, పేషెంట్ కేర్, ఇంటి పని, వంట పని చేయుటకు అర్జెంటుగా కావలెను. జీతం: 15,000 - 30,000/- రూం,మీల్స్ ఫ్రీ 24/7, 8 Hrs. ఫోన్: 7780432080, 9391977517. [HA-31625]

■ BHEL పటాన్‌చెరువు, Paradise పరిసర ప్రాంతాలలో పని చేయుటకు "సెక్యూరిటీగార్డులు" కావలెను. పరిసర ప్రాంతాల వారికి అధిక ప్రాధాన్యత మంచి జీతం ఇవ్వబడును. స్వామి 9392143108 / 9652520827 [HA-13603]

■ డైరెక్ట్ హోటల్ జాబ్స్, ఫీజు లేదు, హైదరాబాద్‌లోని 5 స్టార్ హోటల్స్‌లో పనిచేయుటకు కేటరింగ్ బాయ్స్ & హెల్పర్స్ కావలెను. జీ.12-16 వేలు, రూమ్+ఫుడ్ ఫ్రీ ఐడి కన్సల్టెన్సీ కాదు, Age: 18 - 30. ఫోన్: 9989978885. [H-799703]

■ హోటల్‌లో పనిచేయుటకు టిఫిన్ మాస్టర్, కౌంటర్ బాయ్స్, మోరి క్లీనర్లు, సూపర్ వైజర్స్ అనుభవము కలవారు కావలెను M/F కృష్ణా నగర్, యూసుఫ్ గూడ, మధురానగర్, అమీర్‌పేట్, ఏరియాలలో వారికి ప్రాధాన్యత మంచి జీతం ఇవ్వబడును. సంప్ర: 7095748091 [H-787735]

■ నేరెడ్‌మెట్‌లోని శ్రేష్ఠ ఫెర్టిలిటీ & టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ కం టెలికాలర్స్ (Female) కావలెను. ఫోన్: 9581818090 / 9581818981. [H-799760]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం జీ: 18k ఫోన్: 9640258899 / 9640468899 [H-793696]

■ కావలెను: జీతం నెలకు 30-60K (టార్గెట్ బేస్ శాలరీ) Q: any పార్ట్/ఫుల్ టైమ్ వర్క్ at ur ఏరియా off/online Wts up: 8500756521 [HA-1268]

■ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను: వెస్ట్ మరెడ్‌పల్లి, సికింద్రాబాద్. SSC, Age: 38 yrs, హైట్: 5'7", 8 గంటలు, జీతం: 12000/- (on 1st) + WO + ESI + PF. ✆ 98497 26274 / 83097 96635 [B-3006]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ సూపర్‌వైజర్స్, నర్సులు, ఆయాలు, వాచ్‌మెన్‌లు, భార్యాభర్తలు కావలెను. ఫోన్: 9391036931, 9246585901. [H-13601]

■ వంట, ఇంటి పనికి, పిల్లలను, వృద్ధులను, పేషెంట్స్‌ని చూసుకోవడానికి, కేర్‌టేకర్స్, ఆయాలను మీ ఇంటి వద్దకు పంపబడును 20-40 సం. స్త్రీ/పు వర్కర్స్ కావలెను. ఫోన్ : 6309807798, 9121099519 [H-801600]

■ అమీర్‌పేట్‌లో 12గం॥ పని చేయుటకు, ASOలు జీ: 15,500, సెక్యూరిటీ గార్డ్స్ జీ: 14000, ESI + PF కలదు. 7032086797, 9949830907 [H-787729]

■ హైదరాబాద్ ఎల్‌బీనగర్‌లో బ్రాహ్మణ స్త్రీలు మాత్రమే వంట మనుషులు (3) జీతం 25k, కేర్ టేకర్స్ 30k, రిసెప్షన్ ఆఫీస్‌కు 15k కావలెను. 9866252220/9846716978 [HA-31081]

■ SST Food Plaza తట్టిఅన్నారం (నాగోల్ - బండ్లగూడ) నందు పనిచేయుటకు సప్లైయర్/ సూపర్‌వైజర్స్, క్యాషియర్స్ (M/F) & కర్రీ మాస్టర్స్ కావలెను. ఫ్రీ భోజనం+వసతి కలదు. ఫోన్: 9133776789 & 7997866888. [H-801489]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-801584]

■ ఇంటిపని, వంటపని, (4) నలుగురు ఉన్న ఇంట్లోకి నమ్మకమైన ఆడ పని మనిషి కావలెను. 10 గం॥ డ్యూటీ జీతం: 12,000/- నాచారం, మల్లాపూర్. సంప్ర: 7386682364. [H-804810]

■ గుంటూరు వద్ద అడ్వకేట్ ఆఫీసులో ఉండి పని చేయుటకు అనుభవమున్న డ్రైవరు మరియు జూనియర్ లాయరు కావలెను. రూము సౌకర్యం+జీతం 20-25వేలు ✆ 8106719134 / 9346928964 [G-781749]

■ ఇండియన్ వీవ్స్ టెక్స్‌టైల్స్ షోరూంలో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్/సేల్స్ బాయ్స్ కావలెను. జీతం మరియు సేల్స్ కమిషన్ ఇవ్వబడును. DSNR ప్రాంతాల వారు. సంప్ర: 9440113497 [H-799753]

■ కాకతీయ ఓల్డ్ ఏజ్ హోమ్ శంషాబాద్‌లో పనిచేయుటకు హౌస్ కీపింగ్ (భార్య, భర్త) స్టాఫ్ కావలెను. వసతి భోజనం సదుపాయాలు కల్పించబడును. ఫోన్: 9963852433, 9059489962. [HA-1860]

■ Wanted Investigator's For Reputed Detective Agency for Telangana & A.P. Freshers are welcome. No Qualification req. Only free Lancers. 7675816924. [H-801679]

■ Nanny / Care Taker Required For 2 Yrs Child Full Time Prior Experience Compulsory. Food Accommodation Provided. Telugu / English Speaking Salary Rs. 17000/- Gachibowli Area Call: 9885129028 [HA-544]

■ Urgent Requirement. Wanted Female Telecallers in KPHB Kukatpally. Salary 8k to 12k. Call: 9951422784 / 9848879911. [H-799707]

■ Wanted Female Telecallers For Reputed Health Insurance Company Salary 10k - 12k Near Yousufguda & Panjagutta. PH: 8885045450 [H-799765]

■ Wanted Staff Oxford Schools, School at peerjadiguda, Uppal, Hyderabad requires Marketing Teachers Salary better than the best. Contact: Cell : 8880118899 [G-5120]

■ Mylabs is looking for Marketing Executives in Boduppal, Hyderabad. Experience in Marketing is mandatory. Salary 15K - 25K + Incentives + Petrol Allowances. Cont: 8106112401. [W-1200990]

■ Wanted Male Academic Principals, Vice Principals, incharges and Female Tele callers, Qualification Any Degree /P.G. Age Limit: Male 25 to 45years, Female:21 to 45years. Salary: 10,000/- to 40,000/- Location: Dilshuknagar & Ameerpeta. Cont: 9100069434 [G-5113]

■ Urgently Required Event Managers / Coordinators, Corel Draw & Website Designers, Video Editors, Content Writers, Digital marketing Team, Senior & Junior Accountants. Graduates with fluency In English, Hindi, Telugu must have good experience with communication Skills & computer knowledge MS office Walk-in at poultry India, Jubilee hills, Road No 36. Hyderabad / Send CV to: info@poultryindia.co.in Contact: 7997994333 / 4338 [H-804805]

■ Wanted Female Freshers Telecallers Eeperience, Collection Executive Gotham Nagar, Malkajgiri, Hyderabad. PH: 9849256990. [H-801668]

FACULTY TEACHERS

■ Wanted Teachers For All Subjects & Co-Ordinator. Contact No: 9347055203,8374819896. [HA-96758]

■ Wanted B.Ed Qualified Teachers. English, Comp & Sanskrit CBSE. Jiva Gurukulam School, Kukatpally. Send Resumes to Wts Up / Call: 9059340496 [HA-31622]

■ ST.PAUL's High School, Hyderguda, Hyderabad - 29 Wanted Trained Teachers 1. Telugu, 2. Hindi, 3. Mathematics & General Science, 4. General Science & English, 5. Social Studies & English, 6. Biological Science, 7. Physical Science, 8. Kindergarten, 9. Lady P.E.T, 10. Nurse. Hand Written Application With a Recent Passport Size Photograph and Xerox Copies of Certificates Should be Sent to the Principal on or before. 09.03.2024 [H-787734]

■ St. Joseph's High School, Ramanthapur (ESTD 1979) Requires Trained and Experienced Teachers. Telugu, Hindi and English for High School, Primary Teachers for all Subjects, Pre-Primary Teachers, Office Assistant. Candidates may mail their resume to sjhsacademy@gmail.com, 7013551914 [HA-13604]

■ Walk-in Interview @ Pranav International School, IDPL Maruthi Nagar for Qualified, Capable & Passionate Teachers with Experience & Fluency in English, to Handle Pre-Primary, Primary & Secondary Classes for all Subjects including P.E.T, Art & Craft, Librarian, ICT, Accountant, FDM, Admin from 4th March 2024 Onwards from 10am to 3pm. Mail your Resume to: pranavtheschool@gmail.com. Contact: 7993361824, 7993361823 [HA-1586]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వైద్యుల నిర్లక్ష్యమే ప్రాణం తీసింది

ప్రైవేటు ఆస్పత్రి ఎదుట మృతుడి బంధువుల ఆందోళన



ఆందోళన చేస్తున్న మృతుడి బంధువులు

షాద్‌నగర్ రూరల్: వైద్యుల నిర్లక్ష్యంతో నిండు ప్రాణం పోయిందని ఆరోపిస్తూ మృతుడి కుటుంబ సభ్యులు ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ ఘటన శనివారం రాత్రి షాద్‌నగర్‌లోని బుగ్గారెడ్డి ఆస్పత్రిలో చోటుచేసుకుంది. వివరాలు ఉన్నాయి.. పట్టణంలోని చటాన్‌పల్లికి చెందిన నాగేశ్వర్‌రావు (52) ఆస్తమాతో బాధపడున్నాడు. దీంతో నాలుగు రోజుల క్రితం అతన్ని ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స కొనసాగుతోందని, అంతా బాగుందని చెప్పిన నిర్వాహకులు ఇప్పటివరకు రూ.లక్షా, యాభై వేలు వసూలు చేశారు. ఉన్నట్టుండి శనివారం సాయంత్రం నాగేశ్వర్‌రావు పరిస్థితి విషమంగా ఉందని సిబ్బంది చెప్పారు. ఆందోళనకు గురైన బంధువులు సంబంధిత వైద్యుడిని సంప్రదించేందుకు ప్రయత్నించగా అందుబాటులో రాలేదు. కొద్ది సమయం గడిచిన తర్వాత నాగేశ్వర్‌రావు మృతిచెందాడని చెప్పారన్నారు. ఆగ్రహానికి గురైన బాధితులు ఆస్పత్రి ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని నిరసనకారులకు నచ్చజెప్పారు.

నీటి సంపులో పడి చిన్నారి దుర్మరణం

మొయినాబాద్: ఆడుకుంటూ వెళ్లి నీటి సంపులో పడి ఏడాదిన్నర వయసున్న బాలుడు మృతి చెందాడు. ఈ సంఘటన మండల పరిధిలోని అప్పారెడ్డిగూడ సమీపంలోని ఓ ఫాంహౌస్‌లో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బిలాస్‌పూర్ గ్రామానికి చెందిన కాండేశం కార్తీక్ కుటుంబంతో సహా రెండు నెలల క్రితం మొయినాబాద్‌కు వలస వచ్చాడు. అప్పారెడ్డిగూడలో ఉంటూ గ్రామ శివారులో నిర్మిస్తున్న ఫాంహౌస్‌లో పని చేస్తున్నారు. శనివారం కార్తీక్ అతని కొడుకు, కోడలు, ఇద్దరు మనవలను తీసుకుని ఫాంహౌస్‌లో భవన నిర్మాణ పనికి వెళ్లారు. పెద్దవాళ్లు మొదటి అంతస్తులో పని చేస్తుండగా పిల్లలు అక్కడే ఆడుకున్నారు. తల్లి, ఇద్దరు పిల్లలకు అన్నం తినిపించి నీళ్లు తేవడానికి కిందికి వెళ్లింది. ఈ సమయంలో చిన్న పిల్లాడు ఎన్స్ ఖాండే(18 నెలలు) ఆడుకుంటూ వెళ్లి మొదటి అంతస్తులో నిర్మించిన నీటి సంపులో పడ్డాడు. వెంటనే గమనించి స్థానిక భాస్కర ఆస్పత్రికి, అక్కడి నుంచి నీలోఫర్‌కు తరలించగా.. చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

మతిస్థిమితం లేని చిన్నారి.. నీటి గుంతలో పడి మృతి

ఇక్కారెడ్డిగూడలో ఘటన

చేవెళ్ల: మతిస్థిమితం లేని చిన్నారి ఆడుకుంటూ వెళ్లి నీటి గుంతలో పడి మృతి చెందింది. మండల పరిధిలోని చనువెళ్లి అనుబంధ గ్రామమైన ఇక్కారెడ్డిగూడలో శనివారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా దర్శి మండలం రాజంపల్లికి చెందిన మత్తయ్య, సారమ్మ దంపతులు బతుకుదెరువు నిమిత్తం పదేళ్ల క్రితం షాబాద్ మండలంలోని నాగరగూడకు వచ్చి, ఇక్కడే జీవనం సాగిస్తున్నారు. చుట్టు పక్క గ్రామాల్లో కూలీ పనులకు వెళ్తూ ముగ్గురు పిల్లలను పోషించుకుంటున్నారు. వీరిలో ఇద్దరు పిల్లలు పాఠశాలకు వెళ్తుండగా.. మౌనిక(10)కు మతిస్థిమితం సరిగా లేదు. దీంతో తల్లి సారమ్మ నిత్యం పాపను తనవెంటే తీసుకెళ్తోంది. ఇందులో భాగంగా శనివారం ఇక్కారెడ్డిగూడకు రైతు కుర్వ విఠలయ్య పొలంలో పనికి వెళ్లింది. ఎప్పటిలాగే మౌనికను సైతం తీసుకెళ్లింది. తల్లి పనుల్లో నిమగ్నమై ఉండగా ఆడుకుంటూ వెళ్లిన బాలిక పొలం పక్కనే ఉన్న నీటి నిల్వ గుంతలో పడిపోయింది. కొద్ది సేపటి తర్వాత కూతురు కనిపించకపోవడంతో ఆందోళనకు గురైన సారమ్మ అటుఇటు వెతుకుతుండగా ఫాంపాండ్ పడిపోయి కనిపించింది. దీంతో గుండెలు బాదుకుంటూ కేకలు వేసింది. రైతు విఠలయ్య పరుగున వచ్చి బాలికను బయటకు తీశాడు. అపస్మారక స్థితిలో ఉన్న మౌనికను చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తల్లి సారమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు.

WANTED

Wanted DUTY MEDICAL OFFICER, RETIRED / JUNIOR DOCTORS, MBBS, MD., QUALIFIED NURSES MALE / FEMALE and LAB TECHNICIANS for **Hospital at VIKARABAD.** Apply with detail Bio-Data on E-mail: **nmakhospital@gmail.com**

CAUTION NOTICE

This is to inform the Public at large that my clients **Urrban League Spaces LLP** represented by its designated partner being the owners/ developer and possessors of parts and parcels of contiguous land total admeasuring Ac.14-25 gts in Sy Nos.12, 436, 444, 445, 447, 448, 515, 516, 518 and 519 situated at Manchirevula Village and Sy Nos.84 to 96 of Bairagiguda Village, have entrusted the same for composite development to Rajapushpa Group. Accordingly, development is undertaken by naming the project **"RAJAPUSHPA INFINA"**. While so, it came to the knowledge of my clients that certain unauthorized marketing agencies/agents/individuals/ brokers have been offering to sell the residential flat(s) to be allotted to the share of the Land Owners in the said Project.

My clients instructed me to inform the public at large that my clients have entrusted their respective extents of said land for development to Rajapushpa Group, subject to certain express terms and conditions, including the conditions viz., firstly my clients as Land Owners shall not sell the Flat(s)/Apartment(s) proposed to be allotted to them. Secondly the sale of Flat(s)/Apartment(s) if any, shall be for the price not lesser than the one determined by the Developer from time to time and Thirdly the Developer/Master Developer are alone shall have the marketing rights over the entire project including the Flats of my clients as Land Owners. Thus, such fake offer(s)/ advertisement(s) for sale of Flats to be allotted to the Land Owner's, apart from being premature same is/ are in complete contravention of the provisions of Real Estate Regulatory Authority Act. My clients have already caused a Criminal Complaint against the fake marketing agents/agencies vide FIR No. 289 of 2024 dated 29.02.2024 of P.S. – Narsingi.

Therefore, my clients instruct me to hereby caution the public at large who intend to purchase Flat(s) in **"RAJAPUSHPA INFINA"**, not to get carried away by unauthorized offers to sell the Flats on behalf of my clients, being fraudulently made in the name of Land Owners Flats and not to enter into any kind of Agreement(s) or Contract(s) in respect of any of the Flats of the Land Owners in **"RajapushpaInfina"**. If anyone enters into Agreement(s) to purchase such Flats despite this Caution Notice, they will be doing so at their own risk and costs, as same shall neither bind my clients nor the Flat(s)/apartment(s) thereof my clients further instruct me to inform intending purchaser(s) to await the sale process that would be officially initiated by the Developer of my clients in accordance with law by issuing appropriate advertisements.

Sd/- **M. ARJUN REDDY**, Advocate,
#A2, 3-6-674, Lalitha Avenue, Street No.10,
Himayathnagar, Hyderabad-500029. Email: arjunmadupu09@gmail.com **Ph: 9848933988**